Gmail:- nnijamnippu@gmail.com

NNIJAM NIPPU

# నిజం నిప్పు

అనుక్షణం ప్రజా సమస్యలపై పోరు

తెలుగు దిన పత్రిక

23-7-2026

## విడవలూరు పార్లపల్లిలో పొలం పిలుస్తుంది

నిజం నిప్పు విడవలూరు



విడవలూరు మండలంలోని పార్లపల్లి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని ఎంఏఓ సిహెచ్ఎస్ లక్ష్మీ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రైతులకు పంట నమోదు యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ సాగు చేసిన ప్రతి రైతు కూడా తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని కోరడమైనది. అదే ప్రకారం రైతుసేవ కేంద్రంలో పిల్లిపెసరలు, జీలగలు అందుబాటులో ఉన్నాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేయడమైనది. రైతులకు పంట బీమా యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ వరి పంటకు ఒక ఎకరాకి 840/- ప్రీమియం గా ఉన్నదని ,ఆగస్టు 15వ తేదీ ఆఖరి తేదీ అని తెలియజేశారు . అదే ప్రకారం వేరుశనగ పంటకు 284/- ఎకరాకు ప్రీమియం అని జూలై 31వ తేదీ ఆఖరి తేదీ అని తెలియజేశారు. ఆసక్తి కలిగిన రైతులు మీ సేవలో కానీ కామన్ సర్వీస్ సెంటర్లో గానీ పంట బీమా కొరకు నమోదు చేసుకోవచ్చని తెలియజేయడమైనది. అదే ప్రకారం పార్ల పార్లపల్లి గ్రామంలో ఛాంపియన్ ఫార్మర్ అయినటువంటి తుమ్మలపెంట రాజేంద్ర బాబు పొలాన్ని కూడా పరిశీలించడం జరిగినది. ఈకార్యక్రమంలో పాల్గొన్న వారు విఏఏ శ్వేతలేఖ, కిషోర్ రైతులు పాల్గొన్నారు

## వేరుశెనగ దిగుబడిపై రైతులకు అవగాహన

నిజం నిప్పు విడవలూరు



విడవలూరు మండలంలోని రామచం ద్రాపురం, అలగానిపాడు, రామతీర్థం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని ఎంఏఓ సిహెచ్ఎస్ లక్ష్మీ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రైతులకు పంట నమోదు యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ సాగు చేసిన ప్రతి రైతు కూడా తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని కోరడమైనది. అదే ప్రకారం రైతుసేవ కేంద్రంలో పిల్లిపెసరలు, జీలగలు అందుబాటులో ఉన్నాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేయడమైనది. రైతులకు పంట బీమా యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ వరి పంటకు ఒక ఎకరాకి 840/- ప్రీమియం గా ఉన్నదని ,ఆగస్టు 15వ తేదీ ఆఖరి తేదీ అని తెలియజేశారు . అదే ప్రకారం వేరుశనగ పంటకు 284/- ఎకరాకు ప్రీమియం అని జూలై 31వ తేదీ ఆఖరి తేదీ అని తెలియజేశారు. అదే ప్రకారం రామచంద్రాపురం, రామతీర్థం గ్రామంలో ఛాంపియన్ ఫార్మర్ ఆవుల రవిచంద్ర , చిన మస్తానయ్య పొలాన్ని కూడా పరిశీలించడం జరిగినది. కార్యక్రమంలో పాల్గొన్న వారు విఏఏ ప్రత్యూష, శ్రావ్య మరియు రైతులు

## గీతాంజలి ఇన్‌స్టిట్యూట్‌లో ఎంబెడెడ్ సిస్టమ్స్‌పై వర్క్‌షాప్ విజయవంతం

నిజం నిప్పు కోవూరు



కోవూరు మండలంలోని గంగవరం గ్రామంలో ఉన్న గీతాంజలి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 16-07-2026 నుండి 22-07-2026 వరకు వారం రోజులపాటు ఎంబెడెడ్ సిస్టమ్స్ వర్క్‌షాప్ విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి సంస్థ యాజమాన్య ప్రతినిధి ఎన్. సుధాకర్ రెడ్డి, డైరెక్టర్ డా. జి. సుబ్బారావు, ప్రిన్సిపాల్ డా. డి. శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ డా. కె. శ్రవణ్ కుమార్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, విద్యార్థులు ఇలాంటి సాంకేతిక శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డా. యు. పెంచలయ్య మాట్లాడుతూ, ఎంబెడెడ్ సిస్టమ్స్, మైక్రోకంట్రోలర్ ప్రోగ్రామింగ్, హార్డ్‌వేర్ ఇంటర్‌ఫేసింగ్, సెన్సార్లు మరియు ఐ.ఓ.టి వంటి ఆధునిక సాంకేతిక అంశాలపై విద్యార్థులకు సైద్ధాంతిక, ప్రాయోగిక శిక్షణ అందించామని తెలిపారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా పాల్గొన్న విద్యార్థులకు పాల్గొన్న ధృవపత్రాలను అందజేశారు



## 'బిజెపికి ఇదే చివరి అవకాశం'

### కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి

నిజం నిప్పు నెల్లూరు

నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నగరంలోని విఆర్సీ సెంటర్ వద్ద, ఢిల్లీలో విద్యార్థులకు అండగా శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ , యం.పి. ప్రియాంక గాంధీ ని అరెస్టు చేసి, వారిపై కేసులు పెట్టడాన్ని నిరసిస్తూ, మహనీయుడు డా??బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలియజేసిన నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ...- నీట్ ప్రశ్న పత్రం లీకేజీ కారణంగా నష్టపోయిన విద్యార్థులు ఆత్మహత్య చేసుకోవడం కలచివేస్తుంది.- విద్యార్థులు ర్యాంకుల కోసం కోచింగ్ సెంటర్లకు పెట్టే ఖర్చు దేశ బడ్జెట్ మించి పోతుంది.- నీట్ ప్రశ్నపత్రం లీకేజీ వల్ల విద్యార్థులలో అభద్రత భావంతో ఉన్నారు.- ప్రశ్నపత్రం లీకేజీతో విద్యార్థులకు జరిగిన నష్టానికి బిజెపి ప్రభుత్వం సమాధానం చెప్పాలి. - విద్యార్థుల ఆత్మహత్యలకు నైతిక బాధ్యత వహిస్తూ, కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రసాద్ రాజీనామా చెయ్యాలి. నీట్ పేపర్ లీకేజీ కారణంగా ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు ప్రభుత్వం న్యాయం చేయాలి..- ప్రధాని మోదీ ఇంటి వద్ద శాంతియుతంగా నిరసన



తెలియజేస్తున్న రాహుల్ గాంధీ ని, ప్రియాంక గాంధీని అవమానించి, అరెస్టు చేయడం దారుణం.- దేశంలో బిజెపి ప్రభుత్వంలో ప్రజాస్వామ్యం ఏవిధంగా ఉందో ఇదొక ఉదాహరణ.లి రాహుల్ గాంధీ మరియు ఎంపీలపై, విద్యార్థులపై పెట్టిన పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలి లి విజయవాడలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పై బిజెపి కార్యకర్తల దాడిని ఖండిస్తున్నాం. ప్రజాస్వామ్య దేశంలో ఇలాంటి చర్యలు ప్రమాదకరం కాంగ్రెస్ పార్టీ వార్తలను ప్రచురిస్తున్నారు అన్న కారణంగా మీడియా సంస్థలకు నోటీసులు ఇచ్చి పోలీస్ స్టేషన్లకు పిలవడం అనేది ప్రజాస్వామ్యంలో పత్రిక స్వేచ్ఛపై గొడ్డలి వేటు లాంటిది..కాంగ్రెస్ పార్టీ దేశ విద్యార్థులకు అండగా ఉంటుంది. లి కాంగ్రెస్ పార్టీ విద్యార్థులతో కలిసి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తుంది. అయోధ్య రామ మందిరంలో హిందువులు ఎంతో భక్తి శ్రద్ధతో ఇచ్చినటువంటి కానుకలు దోచుకోవడం అనేది నిజంగా హిందువుల మనోభావాలను అవమానించడమే, ఆ స్కామ్ లో ఉన్న వారిని బిజెపి కాపాడటం సిగ్గుచేటు. దేశ చరిత్రలో దేవుడితో స్కామ్ చేసిన ప్రభుత్వం బిజెపి పార్టీ. బిజెపి అయోధ్య రామ మందిరం స్కామ్ పై, నీట్ ప్రశ్న పత్రం లీకేజీపై చెప్పలేకపోతుంది. ప్రశ్నిస్తే, బిజెపి కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ ఆఫీసులపై దాడులు చేస్తున్నారు. బిజెపి ప్రభుత్వానికి ఇవే చివరి అవకాశం. విద్యార్థులు ఎవరూ మనోధైర్యాన్ని కోల్పోవద్దు, కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది. రాబోయే ఎన్నికల్లో దేశంలో రాహుల్ గాంధీ గారి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నుకోబడుతుంది